
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 22 జనవరి 2025 పేజీలు 8

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



APPSC
గ్రూప్-2 మెయిన్స్


# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్

SSC, RRB, Police Exams Reasoning ★ IBPS JOB CALENDAR


కరెంట్ అఫైర్స్



జాగ్రఫీ



TET/DSC
బయాలజీ

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23,2025

# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్ - 1

**1. శాతవాహనుల నాణెములకి సంబంధించిన అంశాన్ని గమనించండి.**
ఎ. శాతవాహనులు రోమ్ దేశంలో విరివిగా వర్తక వ్యాపారాలు చేసారు.
బి. యజ్ఞశ్రీ శాతకర్ణి ఓడగుర్తు గల నాణెములు వేసారు.
1. 'బి'కి 'ఎ' సరియగు వివరణ
2. 'ఎ' మరియు 'బి' నిజము
3. 'ఎ'కి 'బి' సరియగు వివరణ కాదు
4. 1 మరియు 2 నిజము

**2. శాతవాహనుల జాతికి సంబంధించి క్రింది వానిని గమనించండి.**
ఎ. సోమదేవుని కథా సరిత్సాగరం ప్రకారం శాతవాహనులది యక్షజాతి.
బి. కల్ప ప్రదీప అనే గ్రంథం ప్రకారం నాగులకి వారసులు శాతవాహనులు
సి. నాశిక శాసనం ప్రకారం బ్రాహ్మణులు.
1. ఎ మాత్రమే నిజం
2. ఎ,బి, సి మాత్రమే నిజం
3. సి ఒక్కటే తప్పు
4. ఎ,బి,సి మూడు నిజం కాదు

**3. గౌతమీపుత్ర శాతకర్ణి గెలిచిన రాజ్యాలు మరియు వాటి రాజధానులను జతపరుచుము**

| ఎ | బి |
|---|---|
| 1) ములక | ఎ. మహిష్మతి |
| 2) అనూప | బి. రిషిక |
| 3) అవంతి | సి. పైఠాన్ |
| 4) అకర | డి. ఉజ్జయిని |
| | ఇ. విదిశ |

1. 1-సి, 2-ఎ, 3-ఇ, 4-డి
2. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-ఇ
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-ఇ

**4. యజ్ఞశ్రీ శాతకర్ణి సోదరుడు వాశిష్ఠి పుత్ర శాతకర్ణి ఎవరి సహకారంతో అంతర్యుద్ధంలో పాల్గొని ఓడిపోయెను?**
1. శకులు 2. యక్షులు
3. నాగులు 4. కలభ్రులు

**5. బృహత్కథామంజరి, బృహత్కథాకోశం : ఈ రెండు గ్రంథాలతో సంబంధం కలిగిన వారిని గుర్తించండి?**
1. క్షేమేంద్ర, హరిసేన
2. వరాహమిహిర, బుద్ధస్వామి
3. విష్ణుశర్మ, హలస్వామి
4. సోమదేవయసూరి, జినేంద్ర

**6. శాతవాహనరాజులను సరైన కాలక్రమాణికలో ఏర్పాటు చేయండి.**
ఎ. హాలుడు బి. కుంతలశాతకర్ణి
సి. మొదటి పులోమావి
డి. గౌతమీపుత్ర శాతకర్ణి
1. బి,సి,ఎ,డి 2. ఎ,బి,సి,డి
3. డి,ఎ,సి,బి 4. ఎ,డి,సి,బి

**7. ఆచార్య నాగార్జునాచార్యుడు తన రచనలను ఏ భాషలో రాయడం జరిగింది?**
1. ప్రాకృతం 2. దేశీ
3. సంస్కృతం 4. పైశాచిక ప్రాకృతం

**8. గౌతమీపుత్ర శాతకర్ణికి సంబంధించిన ఒక వ్యాఖ్యానము**
ఎ. వర్ణ సంకరాన్ని ఆపినాడు, క్షత్రియ దర్పమాన మర్ధన బిరుదునొందెను.
బి. గౌతమీపుత్ర శాతకర్ణి ఏకబ్రాహ్మణ
1. 'ఎ'కి 'బి' సరియగు వివరణ
2. 'ఎ' మాత్రమే నిజం
3. 'బి' మాత్రమే నిజం
4. 'ఎ' మరియు 'బి' తప్పు


**9. 'సమయసారం' ఏ మతస్థులకి ప్రామాణిక గ్రంథం?**
1. చైత్యాక వాదకులు 2. శ్వేతాంబరులు
3. దిగంబర జైనం
4. శ్వేతాంబర మరియు దిగంబర

**10. సిద్ధార్థక బౌద్ధం కేంద్రం గుడివాడ అపరశైలకేంద్రం....?**
1. జగ్గయ్యపేట 2. శ్రీ పర్వతం
3. ధాన్యకటకం 4. గుంటుపల్లి

**11. అమరావతి శిల్పంనకు ఉపయోగించిన ముడి రాయిని ఎక్కడనుండి శిల్పులు గ్రహించారు?**
1. చీమకుర్తి 2. పిడుగురాళ్ళ
3. వడ్డమాను 4. అగ్నిగుండాల

**12. శాతవాహనుల కాలంలో హంసవటి అనగా?**
1. ఇదో పుస్తకం 2. పెగు దేశం
3. ఒక రేవు పట్టణం 4. బావి ప్రాంతం

**13. మహారథుల రాజైన త్రైనోకరో కుమార్తె దేవీ నాగానిక ను వివాహం ఆడిన శాతవాహన రాజు**



1. శ్రీముఖ 2. గౌతమీపుత్ర శాతకర్ణి
3. యజ్ఞశ్రీ శాతకర్ణి 4. శాతకర్ణి

**14. ఇక్ష్వాకులకి సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లను గమనించండి.**
ఎ. వివాహ సంబంధాల ద్వారా ఇక్ష్వాక రాజ్యాన్ని పటిష్టం చేసినది వీరపురుషదత్త
బి.శ్రీ పర్వతాధిపతిగా పిలువబడినది వీరపురుష దత్తుడు
సి.దక్షిణ భారతదేశంలో తొలిగా దేవాలయాలను నిర్మించినది ఇక్ష్వాకులు
1. ఏవేని రెండు నిజం
2. ఏదేని ఒక్కటే నిజం
3. మూడు కూడా నిజం 4. మూడు తప్పు.

**15. చిత్రరథస్వామి భక్తులు ఎవరు?**
1. ఆనందగోత్రులు 2. బృహత్పలాయనులు
3. శాలంకాయనులు 4. విష్ణుకుండినులు

**16. మహిశాసకులనే బౌద్ధ భిక్షువుల కొరకు నాగార్జున కొండ లోయవద్ద ఒక విహారం నిర్మించినది?**
1. ఎలిశ్రీ 2.కొండబలిశ్రీ
3. బోధిశ్రీ 4. చటిశ్రీ

**17. శ్రీ పర్వతం పైనున్న చుళధర్మగిరి పర్వతంపై బౌద్ధ చైత్యాన్ని నిర్మించినది?**
1. ఉపాశిక బోధిసిరి 2. ఎలిశిరి
3. హమ్మసిరి 4. శాంతిశ్రీ

**18. బౌద్ధ మతానికి బౌద్ధ విహారాలను నిర్మించి ఇచ్చిన విష్ణుకుండిన రాణి ఎవరు?**
1. పరమ భట్టారక మహాదేవి
2. శీలమహాదేవి 3. చారూ దేవి
4. అమ్మంగదేవి

**19. విష్ణుకుండినులకు సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యానాలను గమనించండి.**
ఎ. త్రివరనగర భవన యువతీప్రియ బిరుదు మాధవ వర్మది
బి. విష్ణుకుండినుల కులదైవం శ్రీ పర్వతస్వామి అన్నది కీల్ హారన్ అనే చరిత్రకారుడు
1. 'ఎ' స్టేట్‌మెంట్ నిజం
2. 'బి' స్టేట్‌మెంట్ నిజం
3. 'ఎ' మరియు 'బి' స్టేట్‌మెంట్‌లు నిజం
4. 'ఎ' మరియు 'బి' స్టేట్‌మెంట్‌లు తప్పు.

**20. శ్రీపర్వత స్వామిని బుద్ధుడుగా కీర్తించిన చరిత్రకారులు ఎవరు?**
1. రాళ్ళబండి సుబ్బారావుగారు
2. నేలటూరి వెంకట రమణయ్య
3. మారేమండ రామారావు
4. ఫ్లీట్

**21. 'ఉత్పత్తి పిడుగు' అనే శిల్పుల శ్రేణిని పేర్కొన్నది ఏ గుహ ముఖద్వారంలో?**
1. గుంటుపల్లి గుహల్లో 2. ఉండవల్లి గుహల్లో
3. భైరవకోన గుహల్లో 4. భిల్ల సుర్గం గుహల్లో

**22. చవికి రెమ్మణకుడు ఆంధ్రదేశంలోని ఏ వంశానికి మూలపురుషుడు?**
1.విష్ణు కుండిన 2. వేంగి చాణుక్య
3. శాలంకాయన 4. తెలుగుచోళ

**23. వేంగి చాళుక్యుల కాలంలో మహాసేనుడి జాతర యాత్ర ఎక్కడ నుండి ఏ నగరానికి సాగేది?**
1. చేబ్రోలు నుండి విజయవాడ
2. విజయవాడ నుండి చేబ్రోలు
3. బిక్కవోలు నుండి రాజమండ్రి
4. తాడేపల్లిగూడెం నుండి పిఠాపురం

**24. వేంగి చాళుక్యుల శాసనాలకు సంబంధించిన జతలలో సరికాని దానిని గుర్తించండి.**
1. చింబులూరు శాసనం - చల్లన
2. కలచుంబర్రు శాసనం - రెండో అమ్మరాజు
3. అత్తిలి శాసనం - మొదటి చాళుక్య భీమ
4. సాతులూరు శాసనం - రాజరాజ నరేంద్ర

**25. జతపరుచుము**

| ఎ | బి |
|---|---|
| 1. అరి | ఎ. త్రిపురాంతకం |
| 2. కర్మాంతిక | బి. పుష్పగిరి |
| 3. కుమారగిరి | సి. గనులుశాఖ |
| 4. మాలతి మాధవం | డి. కాపాలిక |
| | ఇ. పన్ను |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-ఎ, 2-సి, 3-డి, 4-ఇ
4. 1-ఇ, 2-సి, 3-ఎ, 4-డి

**26. శివుడు కోడి ఆకారంలో ఉండే కుక్కుటేశ్వర దేవాలయం ఎక్కడ నెలకొని ఉన్నది?**
1. చేబ్రోలు 2. సామర్లకోట
3. పిఠాపురం 4. దెందులూరు

**27. త్రిపుర మర్త్య మహేశ్వర బిరుదును ఎవరిని ఓడించడం ద్వారా మూడవ విజయాదిత్యుడు లేదా గుణ విజయాదిత్యుడు పొందెను?**
1. చోళులు 2. దుర్జయులు
3. బోయకొట్టాలు 4. కదంబులు

**28. వేంగి చాళుక్యుల శాసనాలకి సంబంధించిన ఈ క్రింది వానిలో సరికాని వ్యాఖ్యానం ఏమిటి?**
1. అహదన కరం శాసనం వేంగి చాళుక్యుల పన్నుల విధానం గురించి చెపుతుంది.
2. కలచుంబర్రు శాసనం జైనమత దానాల గురించి చెబుతుంది.
3. మాగల్లు శాసనం అష్టాదశ తీర్థుల గురించి చెబుతుంది
4. పండరంగని అద్దంకి శాసనం ఆదిత్య భట్టారక సూర్యదేవుడి గురించి పేర్కొనదు.

**29. ఈ క్రింది వానిని జతపరుచుము**

| ఎ | బి |
|---|---|
| 1. ఘటిక | ఎ. జైన విద్యాకేంద్రం |
| 2. విహార | బి. శైవ విద్యాకేంద్రం |
| 3. సరస్వతి గచ్ఛ | సి. వీరశైవ విద్యా కేంద్రం |
| 4. గోళకీ మఠం | డి. బౌద్ధ పఠనం |
| | ఇ. వైదిక విద్య |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
3. 1-ఇ, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-ఎ, 2-బి, 3-డి, 4-ఇ

**30. ఈ క్రింది వానిని జతపరుచుము**

| ఎ | బి |
|---|---|
| 1. కళంజు | ఎ. వాణిజ్యసంఘ అధ్యక్షుడు |
| 2. అర్ధసిరి | బి. బంగారం |
| 3. కేరె | సి. పాలనాధికారి |
| 4. రట్టగుడి | డి. రైతు |
| | ఇ. చెరువు |

1. 1-బి, 2-డి, 3-ఇ, 4-సి
2. 1-ఎ, 2-సి, 3-ఇ, 4-బి
3. 1-బి, 2-డి, 3-ఇ, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-ఇ, 4-సి

**31. వేంగి చాళుక్యుల కాలంలో జైనమత ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?**
1. బిక్కవోలు 2. పొట్ల చెరువు
3. రామతీర్థం 4. దానవులపాడు.

**32. వేంగి చాళుక్యుల పన్నుల విధానంలో సరికాని దానిని గుర్తించండి?**
1. అడ్డుసుంకం - గొర్రెల పెంపకపుదారులపై విధించే పన్ను
2. తెరే - మధ్యవర్తికి చెల్లించే పన్ను
3. దండు - విపత్తుల సమయంలో వసూలు చేసే పన్ను
4. అరి - గనులు-పరిశ్రమల పై వసూలు చేసిన పన్ను

**33. వేంగి చాళుక్యుల కాలం నాటి అష్టాదశ తీర్థుల మంత్రులలో వీరు లేరు.**
1. ప్రశస్తి 2. అంతర్వాంశిక
3. దౌహారిక 4. అక్ష పటలిక

**34. కాకతీయుల గురించిన తొలి ప్రస్థావన ఏ శాసనంలో ఉంది?**
1. బయ్యారం శాసనం
2. మాగల్లు శాసనం 3. మల్కాపురం శాసనం 4. చందుపట్ల శాసనం

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23,2025

# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్ -1

**35. కాకతీయుల కాలంలో శాసనాలకి సంబంధించిన అంశాలు జతపరచండి.**

1. బీదరకోట శిలాశాసనం — ఎ. ప్రోలయనాయక
2. విలస తామ్ర శాసనం — బి. రాయగజకేసరి
3. అనితల్లి కలవ చేరు శాసనం — సి. కాకతీయుల పతనం
4. బయ్యారం చెరువు శాసనం — డి. కాకతీయ వంశవృక్షం

ఇ. ప్రసూతి వైద్యం

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
3. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4. 1-ఎ, 2-బి, 3-ఇ, 4-డి

**36. ఈ క్రింది వానిలో సరికాని దానిని గుర్తించండి.**

ఎ. కే సముద్రం, జగత్ కేసరి చెరువులను త్రవ్వించినది రెండో ప్రోలరాజు
బి. హనుమకొండ సమీపంలో ప్రోతేశ్వరాలయం చేతేశ్వరాలయాలను రెండో చేతరాజు నిర్మించారు.

1. ఎ 2. బి 3. ఎ మరియు బి
4. ఎ మరియు బి సరైనవి.

**37. కాకతీయులు ఎవరివద్ద నుండి గరుడ చిహ్నమును గ్రహించారు?**

1. కల్యాణి చాళుక్యులు 2. రాష్ట్రకూటులు
3. వేములవాడ చాళుక్యులు 4. వేంగి చాళుక్యులు

**38. కాకతీయుల చెరువుల గురించిన వ్యాఖ్యానాలను గమనించండి.**

ఎ. కేసముద్రం చెరువును తవ్వింది మొదటి ప్రోలరాజు
బి. పాకాల చెరువును తవ్వింది జగడాల ముమ్మిడినాయుడు
సి. రామప్పచెరువును తవ్వించినది గణపతి దేవుడు
డి. బయ్యారం చెరువు తవ్వించినది చల్లవ్వ

1. రెండు స్టేట్‌మెంట్‌లు నిజం
2. మూడు స్టేట్‌మెంట్‌లు నిజం
3. ఒక్క స్టేట్‌మెంట్ మాత్రమే నిజం
4. 'బి' స్టేట్‌మెంట్ మాత్రమే తప్పు

**39. కాకతీయుల కాలంనాటి ఏ దేవాలయపు గర్భగుడి ఇటుకలు నీటిలో తేలుతాయి?**

1. కోటగుళ్ళు 2. పచ్చల సోమేశ్వరాలయం
3. రామప్ప దేవాలయం
4. స్వయంభూ శివలింగ దేవాలయం

**40. ఈ క్రింది వానిలో భిన్నమయిన దానిని గుర్తించండి.**

1. మాడ 2. దర్శనం
3. ఉపకృతి 4. అడ్డసుంకం

**41. కాకతీయుల కాలంనాటి చిత్రకళాశాలల గురించి తెలియపరచిన గ్రంథం?**

1. వినుకొండ వల్లభామాత్యుని క్రీడాభిరామం
2. కాసే సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్ర
3. ప్రతాపరుద్రుని నీతిసారం
4. మారన మార్కండేయ పురాణం.

**42. రెడ్డిరాజుల వర్తక వ్యాపారాల గురించి తెలిపే గ్రంథం?**

1. సింహాసన ద్వాత్రంశిక 2. సాహిత్య చింతామణి
3. కుమార గిరి రాజకీయం
4. వసంత రాజీయం

**43. రెడ్డిరాజుల కాలంలో శివుడి రథం కింద పడి చనిపోయే వారికొరకు జరిగిన నిర్మాణాలు?**

1. చంపుడు గుడులు
2. భృగుపాతం, వీరశిరోమండపం
3. వీరగల్లు 4. పైవన్నీ

**44. సంతాన సాగరం అనే చెరువులకి అనుబంధంగా జగనోబ్బగండ కాలువను త్రవ్వించిన రెడ్డిరాజు?**

1. రాచవేమారెడ్డి 2. అనవేమా రెడ్డి
3. అనవోతా రెడ్డి 4. పెదకోమటివేమా రెడ్డి

**45. ఆంధ్రసురత్రాణ బిరుదు పొందిన ముసునూరు కమ్మనాయక ఎవరు?**

1. పోతి నాయక 2. ప్రోలయనాయక
3. కాపయనాయక 4. విలసనాయక

**46. విజయనగర ప్రజలకి తినుబండారాలు ఎంత అవసరమో గులాబీలు కూడా అంతే అవసరం అని తెలిపిన విదేశీ యాత్రికుడు ఎవరు?**

1. అబ్దుల్ రజాక్ 2. పెరిస్టా
3. న్యూనిజ్ 4. డామింగో పేయస్

**47. విజయనగరాన్ని దర్శించిన విదేశీ యాత్రికులకు చెందినది కాదు?**

1. సతీ సమేతంగా విజయనగరాన్ని దర్శించినది నికోలో డి కాంటే
2. విజయనగరాన్ని దర్శించిన విదేశీ యాత్రికులలో డామింగో పేయస్ ఒక చిత్రకారుడు
3. రాబర్ట్ డినోబిలి క్రైస్తవ మత ప్రచారకుడు
4. ఫెర్రో న్యూనిజ్ విదేశీ రాయబారి

**48. శైవమతంలో సిద్ధుల త్రయంలో లేని వారిని గుర్తించండి?**

1. మరుళ 2. విశ్వారాధ్య
3. ఏకోరామ 4. రేవణ

**49. కాకతీయుల కాలంలో మంచన రాసిన కేయూర బాహుచరిత్ర ఏ నగర ఐశ్వర్యాన్ని వర్ణిస్తుంది?**

1. ఓరుగల్లు 2. చందవోలు
3. కందుకూరు 4. బెజవాడ



**50. శ్రీకృష్ణదేవరాయలి తూర్పు దిగ్విజయ యాత్రకి చెందిన స్టేట్‌మెంట్‌లలో నిజం కానిది?**

1. తూర్పు దిగ్విజయ యాత్రకు గుర్తుగా పొట్నూరు వద్ద విజయస్తంభం నాటబడింది.
2. విజయవాడ సమీపాన ఆంధ్ర మహావిష్ణు ఆలయ మండపం నిర్మింపబడినది.
3. కంభం చెరువు ఏర్పాటుకు శ్రీకారం చుట్టబడినది.
4. శ్రీముఖలింగం ముఖ మండపం నిర్మితం అయినది.

**51. అరబ్బుల వద్దనుండి గుర్రాలను తన సైన్యంలో ఉపయోగించుకున్న విజయనగర రాజు ఎవరు?**

1. సాళువ నరసింహరాయలు
2. రెండో దేవరాయలు
3. శ్రీకృష్ణ దేవరాయలు
4. వెంకటపతి రాయలు

**52. పోర్చుగీసుల ప్రధాన కేంద్రం గోవాని వారు పొందిన సంవత్సరం ఏది?**

1. 1526 2. 1500
3. 1510 4. 1520

**53. తళ్ళికోట యుద్ధంలో పాల్గొన్న బహుమనీ రాజులు ఎంతమంది?**

1. ఐదుగురు 2. నలుగురు
3. ముగ్గురు 4. ఇద్దరు

**54. డచ్‌వారు మచిలీపట్నం నుండి ప్రధానంగా ఎగుమతి చేసినది?**

1. కళంకారి 2. సురేకారం
3. నీలిమందు 4. నల్లమిరియాలు

**55. బొబ్బిలియుద్ధం (1757) ప్రధాన ఫలితాలలో లేనిదానిని గుర్తించుము?**

1. విజయనగర ప్రభువు విజయరామరాజు ఫ్రెంచ్ బుస్సి సహకారంతో మరింత బలపడినాడు.
2. బొబ్బిలి విజయనగరంలోకి విలీనం అయింది.
3. ఈ యుద్ధంలో విజయనగరం తరుపున తాండ్రపాపారాయుడు పాల్గొన్నారు.
4. ఉత్తర సర్కారులలో బుస్సీ ఫ్రెంచ్ అధికారం మరింత బలపడింది.

**56. ఈ క్రింది వానిలో 1794లో ఉత్తర సర్కారుల్లో జరిగిన యుద్ధం ఏది?**

1. చందుర్తి యుద్ధం 2. పద్మనాభయుద్ధం
3. కొండపల్లి యుద్ధం 4. కాన్ ప్లాన్స్ యుద్ధం.

**57. ఈ క్రింది వానిలో ఈస్టిండియా కంపెనీ విధించిన పన్నుల్లో లేనిది.**

1. మోతుర్ప 2. గొడ్డలి పన్ను
3. చిగురు పన్ను 4. కుష్ పేష్

**58. 1847లో నీలగిరి యాత్ర చరిత్రము రచించినది ఎవరు?**

1. కోలా శేషాచలం కవి 2. ఏనుగు లక్ష్మణ కవి
3. ఏనుగుల వీరాస్వామి 4. ఆడిదం సూరకవి

**59. కందుకూరి వీరేశలింగం గారికి దక్షిణ భారత విద్యాసాగరుడు అని బిరుదును ఇచ్చినది ఎవరు?**

1. రాజారామ్మోహన్‌రాయ్
2. ఈశ్వరచంద్ర విద్యాసాగర్
3. మహాదేవ గోవింద రనడే
4. ఆర్.జి. బండార్కర్

**60. వందేమాతర ఉద్యమకాలంలో జపాన్‌ని దర్శించిన గుంటూరు వాశి ఎవరు?**

1. ఆదిపూడి సోమనాథరావు
2. శ్రీరామ వీరబ్రహ్మం 3. భాస్కరాచారి
4. భావనాచారి.

**61. 'పాంచాల పరాభవం' అనే నాటకాన్ని జాతీయోద్యమ కాలంలో రచించింది?**

1. గరిమెళ్ళ సత్యన్నారాయణ
2. పుండరీకాంక్షుడు 3. ఏటుకూరి బలరామ్మూర్తి
4. బసవరాజు అప్పారావు

**62. వైస్రాయి లార్డ్ రీడింగ్ చే ప్రశంసలు అందుకున్న ఆంధ్ర ఆధునిక చిత్రకారుడు ఎవరు?**

1. పి.టి. రెడ్డి 2. దామెర్ల రామారావు
3. అడవి బాపిరాజు 4. పి.ఎన్. వెంకట్రావు

**63. ఈ క్రింది వానిలో ఒకరు ఏ ఒక్క ఆంధ్ర మహాసభకు కూడా అధ్యక్షత వహించలేదు?**

1. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు
2. కడప కోటిరెడ్డి 3. న్యాపతి సుబ్బారావు
4. టంగుటూరి ప్రకాశం

**64. కోస్తాలో రంప పోరాటం జరిగిన సంవత్సరం ఏది?**

1. 1879 2. 1794
3. 1565 4. 1639

**65. మాగ్జిం గోర్కి రాసిన మదర్ నవలకి 'అమ్మ' పేరిట తెలుగులోకి అనువదించినది?**

1. కె. గోపరాజు 2. కె. లింగరాజు
3. వి.వల్లభామాత్యుడు 4. బి. పట్టాభిసీతారామయ్య

**66. ప్రముఖ ఆంగ్లపత్రిక 'ది హిందూ' (1878) వ్యవస్థాపకుల్లో ఒకరు?**

1. న్యాపతి సుబ్బారావు
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. భోగరాజు పట్టాభిసీతారామయ్య
4. గాడిచర్ల హరిసర్వోత్తమరావు

**67. వెన్నపూస మనసు - కన్నతల్లి ప్రేమ పండంటి మోముపై బ్రహ్మ తేజస్సు కొల్లాయి కట్టితేనేమి - మా గాంధీ కోమటై పుట్టితేనేమి..... గీత రచయిత ఎవరు?**

1. మహీధర రామ్మోహన్
2. బసవరాజు అప్పారావు
3. గరిమెళ్ళ సత్యన్నారాయణ
4. గరికపాటి మల్లవధాని

**68. ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆత్మత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ప్రాథకమికంగా ఏ ఉద్యోగం చేసేవారు?**

1. తెహసిల్దార్ 2. రైల్వే శానిటరీ ఇంజనీయర్
3. కుంపిణి గిడ్డంగుల అధికారి 4. ఉపాధ్యాయులు

**69. ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి స్పీకర్ ఎవరు?**

1. రొక్కం లక్ష్మీ నరసింహం దొర
2. ఎస్. వెంకట్రామయ్య
3. కోకా సుబ్బారావు 4. కాశీనాధరావు వైద్య

**70. యంగ్ వర్కర్స్ లీగ్‌ను మద్రాసులో ఏర్పరచింది?**

1. దర్శి చెంచయ్య 2. అమీర్ హైదర్
3. చండ్ర రాజేశ్వరరావు 4. గద్దె లింగయ్య

**71. హైదరాబాద్ రాష్ట్రం ఎప్పుడు ముగిసిపోయి ఆంధ్రప్రదేశ్ అయినది?**

1. 1948 2. 1953
3. 1957 4. 2014

**72. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న పుస్తకం రాసినది?**

1. కంభంపాటి సత్యన్నారాయణ
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. కొండపల్లి సీతారామయ్య
4. నీలం సంజీవరెడ్డి

**73. 1972 జై ఆంధ్రా ఉద్యమంలో అసువులు బాసిన నాయకులు**

1. బి.వి. సుబ్బారెడ్డి 2. గౌతు లచ్చన్న
3. కాకాని వెంకటరత్నం 4. తెన్నేటి విశ్వనాథం

**74. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం హైకోర్టు బెంచ్ ఎక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు?**

1. కర్నూల్ 2. గుంటూరు
3. హైదరాబాద్ 4. విశాఖపట్నం

**75. ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినపుడున్న అప్పటి కాంగ్రెస్ సి.ఎం. ఎవరు?**

1. నేదురుమిల్లి జనార్ధనరెడ్డి
2. కోట్ల విజయభాస్కరరెడ్డి
3. భవనం వెంకట్రామిరెడ్డి
4. జలగం వెంగళరావు

**జవాబులు :**

1)4, 2)2, 3)3, 4)1, 5)1, 6)1, 7)3, 8)1, 9)4, 10)2, 11)2, 12)2, 13)4, 14)1, 15)3, 16)2, 17)1, 18)1, 19)3, 20)2, 21)2, 22), 23)1, 24)4, 25)4, 26), 27)3, 28)4, 29)3, 30)1, 31)2, 32)4, 33)4, 34)2, 35)2, 36)1, 37)2, 38)2, 39)3, 40)1, 41)1, 42)1, 43)4, 44)1, 45)3, 46)1, 47), 48)4, 49)2, 50)4, 51)1, 52)3, 53)2, 54)2, 55)3, 56)2, 57)4, 58)1, 59)3, 60)4, 61)2, 62)2, 63)4, 64)1, 65)2, 66)1, 67)2, 68)2, 69)2, 70)2, 71)3, 72)2, 73)3, 74)2, 75)3



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




### మొక్కలలో ప్రత్యుత్పత్తి

**విత్తన వ్యాప్తి : (సీడ్ డిస్పర్సల్)**

- మొక్కల విత్తనాలు మరియు ఫలాలు గాలి, నీరు మరియు జంతువుల ద్వారా వ్యాప్తి చెందుతాయి.
  ఎ. మునగ
  బి. మాపుల్‌లో రెక్కలతో కూడిన విత్తనాలు.
- మునగ, మేపుల్ మొక్కల రెక్కలు కలిగిన విత్తనాలు గడ్డిజాతి మొక్కల తేలికైన విత్తనాలు లేదా జిల్లేడు మొక్క కేశాలు కలిగిన విత్తనాలు. ప్రొద్దుతిరుగుడు లోని కేశాలు కలిగిన ఫలాలు, గాలి ద్వారా సుదూర ప్రాంతాలకు కొనిపోబడతాయి.
- కొన్ని విత్తనాలు జంతువుల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ప్రత్యేకంగా ముళ్ళు లేదా కొక్కెరము లతో కూడిన విత్తనాలు జంతువుల దేహాలకు అంటుకొని దూరప్రాంతాలకు మోసుకొని పోతాయి.
  ఉదాః జాంధియం, యురేనా
- కొన్ని విత్తనాలు అకస్మాత్తు కుదుపులతో ఫలము పగిలినప్పుడు వ్యాప్తి చెందుతాయి. తల్లిమొక్క నుండి విత్తనాలు దూరంగా వెదజల్లుతాయి.

ఉదాః ఆముదం మరియు నేల గోరింట మొక్కలు.

**విత్తన వ్యాప్తి :**

1. మొక్కలు గుమిగూడటం.
2. మొక్కలన్నీ సూర్యరశ్మి, నీరు మరియు ఖనిజ లవణాల కోసం పోటీ పడటాన్ని
3. క్రొత్త జాతుల ఆక్రమణలను నిరోధిస్తుంది.

**విత్తనాల వ్యాప్తికి తోడ్పడే కారకాలు :**

**గాలి ద్వారా వ్యాప్తి :**

| క్రమ సంఖ్య | వ్యాప్తి కారకాలు | విత్తనాలు / ఫలాలు |
|---|---|---|
| 1. | గాలి | జిల్లేడు (ఏకదళ బీజాలు), వరి, గోధుమ, జొన్న |
| 2. | నీరు | కొబ్బరి, తామర, వాలిస్‌నేరియా, గుర్రపుడెక్క... |
| 3. | జంతువులు | తేలుకొండి, పల్లేరు, ముళ్ళకాయ, గడ్డిజాతి |
| 4. | పక్షులు | వేప, రావి, మర్రి, బొడ్డ....... |
| 5. | మానవులు | టొమాటో, చెరుకు, పియాల్, గోబీపువ్వు, పొగాకు |
| 6. | ఇతరులు | చిక్కుడు, బఠాణి, పెసర, పేలడం వల్ల వ్యాప్తి |

**విత్తన వ్యాప్తికి ఉపయోగపడే కొన్ని జంతువులు :**


| క్రమ సంఖ్య | జంతువు | తినేపండ్లు / వ్యాప్తి చెందే విత్తనాలు |
|---|---|---|
| 1. | కోతి | మర్రి, రావి |
| 2. | ఏనుగు | వెలగపండు |
| 3. | మానవుడు | దోసకాయ, పుచ్చ |
| 4. | గేదెలు | పిల్లి, పెసర, మినుము |
| 5. | కాకి | వేప |

**కొన్ని ఫలాలు అవి కలిగి ఉండే విత్తనాల సంఖ్య :**

| వ.సం. | పండుపేరు | విత్తనాల సంఖ్య |
|---|---|---|
| 1. | మామిడి | 1 |
| 2. | వేరుశనగ | 1 నుండి 5 |
| 3. | చింత | ఏడు నుండి పది |
| 4. | ద్రాక్ష | ఒకటి, రెండు |
| 5. | పుచ్చకాయ | అనేకం |

**కొన్నిరకాల విత్తనాలు- అవి మొలకెత్తడానికి పట్టు రోజుల సంఖ్య**

| వ.సం. | విత్తనం | మొలకెత్తుటకు పట్టు రోజుల సంఖ్య |
|---|---|---|
| 1. | కాకర, సొర, దోస | 4 రోజులు |
| 2. | ఆవాలు, ధనియాలు | 2 రోజులు |
| 3. | బెండ, పొట్లకాయ | 5 రోజులు |
| 4. | చిక్కుడు | 4 రోజులు |
| 5. | ఆర్కాటకస్/ టూఫైన్ | 10,000 సం.రాలు తరువాత మొలకెత్తింది |




**పోటీ పరీక్షల ప్రత్యేకం :**

1. కుంకుడు లాంటి గింజలకు గట్టి కవచం, గింజలు వేడి, జలాభావ పరిస్థితులను తట్టుకోవటానికి తోడ్పడుతుంది.
2. లోడిసియా మాల్దీవికా (డబుల్ కోకోనట్) అతి పెద్ద విత్తనం ఉంటుంది. (30 సెం.మీ పొడవు × 19 సెం.మీ.ల చుట్టుకొలత ×18 కేజీల బరువు)
3. ఆర్కిడ్ విత్తనాలు సూక్ష్మ పరిమాణం 8.5 మైక్రోమీటర్లు ఉండి 0.81 మైక్రోగ్రాముల బరువు ఉంటుంది.
4. పరిపక్వ విత్తనాలను నిల్వ చేయడంలో నిర్జలీకరణం (డీ హైడ్రేషన్), సుప్తావస్త (డార్మన్సీ), అనేవి చాలా ముఖ్యమైనవి.
5. ఒక ఆవాల మొక్క తన జీవితకాలంలో సుమారుగా 10,000లకు పైగా గింజలను ఉత్పత్తి చేస్తుంది.
6. దాచిన విత్తనాలను మరచిపోయే (మతిమరుపు) జంతువు ఉడుత.
7. గుళిక (కాప్సూ ్యల్) : క్రింది స్థాయి మొక్కలలోని కాయవంటి నిర్మాణాన్ని గుళిక అంటారు.
8. విత్తనాలను ఆవరించి ఉండే ఫలం వంటి నిర్మాణాన్ని 'కాయ' అంటారు.
9. బరువైన విత్తనాలు 'నీటి అడుగుకు' చేరి ప్రవాహంలో కొట్టుకుపోతాయి.

ఉదా. : తామరవిత్తనాలు.

### మాదిరి ప్రశ్నలు

**1. మొక్కలలో శాఖీయ ప్రత్యుత్పత్తిని జరిపే భాగం**
1. వేరు 2. కాండం
3. పత్రం 4. పైవన్నీ

**2. బంగాళదుంపలో శాఖీయోత్పత్తిని జరిపే భాగం**
1. వేరు 2. కన్ను (కాండం)
3. పత్రం డి. పుష్పము

**3. బ్రయోఫిల్లం, బిగ్నోనియాలలో శాఖీయోత్పత్తిని జరిపే భాగం?**
1.వేరు 2. కాండం
3. ఆకులలోని కోరకాలు
4. కాండపు కణుపులు

**4. చెరుకులో శాఖీయోత్పత్తిని జరిపే భాగం**
1. వేరు 2. పత్రం
3. లశునం
4. కాండపు కణుపులు

**5. పుదీనా, స్ట్రాబెర్రీ, చామంతి, రోస్బెర్రీలలో శాఖీయోత్పత్తిని జరిపే భాగం**
1. దుంప 2. ప్రాకే కాండం
3. ఆకులలోని కోరకాలు
4. కాండ కణుపులు

**6. ఉల్లి, వెల్లుల్లిలో శాఖీయోత్పత్తిని జరిపే భాగం?**
1.వేరు 2. దుంపకాండం
3. లశునం 4. కొమ్ము

**7. ఈస్ట్‌లలో జరిపే శాఖీయ ప్రత్యుత్పత్తి రకం?**
1. మొగ్గ తొడగడం 2. కోరకీభవనం
3. 1&2 4. జెమ్మా కప్పులు

**8. విత్తనాలు లేని మొక్క**
1. బంగాళాదుం 2. రణపాల
3. ఈస్ట్ 4. పైవన్నీ

**9. కీటకాలను ఆకర్షించి పరాగ సంపర్కంనకు తోడ్పడే పుష్పంలోని భాగం**
1. రక్షక పత్రావళి
2. ఆకర్షణ పత్రావళి 3. కేశరావళి
4. అండకోశం

**10. అసంపూర్ణ పుష్పాలకు ఉదాహరణ**
1. దోస 2. సొర
3. బొప్పాయి 4. పైవన్నీ

**11. థియోఫ్రాస్టస్ గురువు**
1. లిన్నేయస్ 2. అరిస్టాటిల్
3. ప్లేట్ 4. సోక్రటీస్

**12. ఉమ్మెత్త పుష్పంలోని కేశరాల సంఖ్య**
1. 2 2. 3
3. 4 4. 5

**13. 'వివిపారి'ని ప్రదర్శించే మొక్క**
1. అవిసీనియా 2. రైజోపొరా
3. బ్రుగీరా 4. పైవన్నీ

**14. మొక్కలలో పునరుత్పత్తి గురించి మొట్టమొదట పరిశోధించిన శాస్త్రవేత్త?**
1. అరిస్టాటిల్ 2. సోక్రటీస్
3. థియోఫ్రాస్టీస్ 4. ప్లేటో

**15. పుష్పగుచ్ఛాలను కలిగి ఉండే మొక్క?**
1. గడ్డి చామంతి 2. పొద్దుతిరుగుడు
3. మందార 4. 1&2

**జవాబులు :**

1)4, 2)2, 3)3,
4)4, 5)2, 6)3,
7)3, 8)4, 9)2,
10)4, 11)2, 12)4,
13)4, 14)3, 15)4



D.SaiSree Reddy
Faculty

## ఐబీపీఎస్ జ్యాబ్ క్యాలండర్


ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) 2025-2026 సంవత్సరానికి సంబంధించి భర్తీ చేయనున్న పలు బ్యాంకు ఉద్యోగాల నోటిఫికేషన్లు, రాత పరీక్షలు, ఫలితాల వెల్లడి తేదీలకు సంబంధించిన ఐబీపీఎస్ జ్యాబ్ క్యాలండర్ విడుదల చేసింది. ఇందులో ఆర్ఆర్‌బీలో ఆఫీసర్ స్కేల్ 1, 2, 3, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలను భర్తీ చేస్తారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో పీఎస్‌బీలో ప్రొబేషనరీ ఆఫీసర్, మేనేజ్‌మెంట్ ట్రైనీ, స్పెషలిస్ట్ ఆఫీసర్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షల తేదీల జాబితాను ప్రకటించింది. వివరాలకు www.ibps.in చూడండి.

**ఐబీపీఎస్ జ్యాబ్ క్యాలండర్‌లో ముఖ్యమైన తేదీలు ...**

**ఆఫీసర్ స్కేల్ 1 పోస్టులు...**

ఆఫీసర్ స్కేల్ 1 పోస్టులను ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఆఫీస్ అసిస్టెంట్లు, ఆఫీసర్ స్కేల్ 1, 2, 3 స్థాయి ఉద్యోగాల భర్తీకి ఉమ్మడిగా ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. ఆఫీసర్ స్కేల్ 1 స్థాయి పోస్టులకు ఈ ఏడాది జులై 27న, ఆగస్టు 2, 3 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. అనంతరం మెయిన్స్ పరీక్ష నవంబరు 13న జరుగుతుంది.

**ఆఫీసర్ స్కేల్ 2, 3 పోస్టులు.....**




ఆఫీసర్ స్కేల్ 2, 3 పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష తేదీలను ఐబీపీఎస్ ఇంకా విడుదల చేయలేదు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించే వారికి నవంబరు 13న మెయిన్స్ పరీక్ష ఉంటుంది.

**ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులు**

ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు ఆగస్టు 30, సెప్టెంబరు 6,7 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహిస్తారు. నవంబరు 9న మెయిన్స్ పరీక్ష జరుగుతుంది.

**ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టులు**

ప్రొబేషనరీ ఆఫీసర్లు, మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టులకు అక్టోబరు 4, 5, 11 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. మెయిన్స్ పరీక్ష నవంబరు 29న జరుగుతుంది.

**స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు**

స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులకు నవంబరు 22, 23 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. 2026, జనవరి 4వ తేదీన మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి.

**కస్టమర్ సర్వీస్ అసోసియేట్ పోస్టులు**

కస్టమర్ సర్వీస్ అసోసియేట్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి డిసెంబరు 6, 7, 13, 14 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. మెయిన్స్ పరీక్ష 2026, ఫిబ్రవరి 1వ తేదీన జరుగుతుంది.

## తెలంగాణ గ్రూప్ 2 ప్రిలిమినరీ ఆన్సర్ కీ

తెలంగాణ గ్రూప్ 2 ప్రిలిమినరీ ఆన్సర్ కీ విడుదలైంది. గ్రూప్ 2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు. జనవరి 17న ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ 'కీ'ని టీజీపీఎస్సీ విడుదల చేసింది. ప్రిలిమినరీ 'కీ'తో పాటు పరీక్షలకు హాజరైన అభ్యర్థుల మాస్టర్ ప్రశ్నపత్రాలు, రెస్పాన్స్ షీట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇవి జనవరి 22వ తేదీ వరకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో అందు బాటులో ఉంటాయి. గ్రూప్ 2 అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి వీటిని డౌన్‌లోడ్ చేసుకుని, ఆన్సర్‌లను సరిచూసుకోవచ్చు.

**తెలంగాణ విద్యుత్‌శాఖలో 3,260 పోస్టులు భర్తీ**

తెలంగాణ విద్యుత్‌శాఖలో 3,260 పోస్టులు భర్తీ చేయాలని డిస్కమ్‌లు నిర్ణయించాయి. ఎన్‌పీడీసీఎల్- వరంగల్‌లో 2,212 జేఎల్‌ఎం, 30 సబ్ ఇంజినీర్, 18 అసిస్టెంట్ ఇంజినీర్, ఎస్‌పీడీసీఎల్ లో 600 జేఎల్‌ఎం, 300 సబ్ ఇంజినీర్, 100 AE పోస్టులను భర్తీ చేసే అవకాశముంది.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JULY

(గత సంచిక తరువాయి.....)

**38.ఇటీవల, సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన 2024 ఆసియా బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1. ధ్రువ్ సిత్వాలా 2. పంకజ్ అద్వానీ
3. రూపేష్ షా 4. గీత్ సేథి

**39.ఆసియన్ స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్ 2024 ఎక్కడ జరిగింది?**
1. మెదాన్, ఇండోనేషియా
2. న్యూఢిల్లీ, భారతదేశం
3. జోహోర్, మలేషియా
4. కోల్‌కతా, భారతదేశం

**40. ఇటీవల వార్తల్లో చూసిన విజింజం అంతర్జాతీయ నౌకాశ్రయం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. తమిళనాడు 2. మహారాష్ట్ర
3. పశ్చిమ బెంగాల్ 4. కేరళ

**41 , ఇటీవల వార్తల్లో చూసిన బిలిగిరి రంగస్వామి టెంపుల్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. కర్ణాటక 2. తమిళనాడు
3. ఆంధ్రప్రదేశ్ 4. కేరళ

**42.ఇటీవల, ఏ రాష్ట్ర ప్రభుత్వం వృక్షరోపణ జన్ అభియాన్-2024 కింద 'మిత్ర వాన్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది?**
1. ఒడిషా 2. బీహార్
3. ఉత్తర ప్రదేశ్ 4. తెలంగాణ

**43.ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న సెంటినెల్ ఐ క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?**
1. USA 2. రష్యా
3. భారతదేశం 4. ఫ్రాన్స్

**44.ఇటీవల వార్తలలో ప్రస్తావించబడిన పునరుత్పత్తి బ్రేకింగ్ యొక్క ప్రాథమిక విధి ఏమిటి**
1. వాహన వేగాన్ని పెంచడానికి
2. గతి శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడం
3. ఇంధన దహనాన్ని మెరుగుపరచడానికి
4. ఇంజిన్‌ను చల్లబరచడానికి

**45.ఇటీవల వార్తలలో చూసిన పంచగంగా నది, ఏ నదికి ఉపనది?**
1. నర్మద 2. గంగ
3. కృష్ణ 4. కావేరి

**46. ఇటీవల, భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1. గౌతమ్ గంభీర్ 2. ధోని
3. యువరాజ్ సింగ్ 4. రాహుల్ ద్రవిడ్

**47.ఇటీవల, ఫిలిప్పీన్స్ మరియు ఏ దేశం పరస్పర యాక్సెస్ ఒప్పందం (RAA)పై సంతకం చేయడం ద్వారా తమ రక్షణ సంబంధాలను పెంచుకున్నాయి?**
1. ఉక్రెయిన్ 2. రష్యా
3. ఫ్రాన్స్ 4. జపాన్

**48. ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్ అవార్డు, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ దేశానికి చెందిన అత్యున్నత పౌర గౌరవ పురస్కారం?**
1. ఆస్ట్రేలియా 2. రష్యా
3. ఫ్రాన్స్ 4. జర్మనీ

**49.2024 ఒలింపిక్స్‌కు భారత చెఫ్-డి-మిషన్‌గా ఎవరు ఎంపికయ్యారు?**
1. గగన్ నారంగ్ 2. మేరీ కోమ్
3. నీరజ్ చోప్రా 4. అభినవ్ బింద్రా

**50.ఇటీవల, భారతదేశం మరియు రష్యా ఏ సంవత్సరానికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అంగీకరించాయి?**
1. 2025 2. 2027
3. 2028 4. 2030

**51 ఇటీవల, ఏ సంస్థ 'మెడికల్ డివైసెస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్' (MeDvIS)ని ప్రారంభించింది?**
1. ప్రపంచ ఆరోగ్య సంస్థ? 2. ప్రపంచ బ్యాంకు
3. UNICEF 4. UNDP

**52.ఇటీవల, ఏ దేశం కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్ (CSC)లో ఐదవ సభ్యదేశంగా మారింది?**
1. మయన్మార్ 2. నేపాల్
3. బంగ్లాదేశ్ 4. భూటాన్

**53.ఇటీవల వార్తల్లో చూసిన GRSE యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ నర్చరింగ్ స్కీమ్ (GAINS-2024)" పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
1. షిప్‌యార్డ్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి మరియు సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి
2. సముద్ర భద్రతను పెంచడానికి
3. పెద్ద సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం
4. తీర ప్రాంతాలలో పర్యాటకాన్ని ప్రోత్సహించడం


**54.'ప్రపంచ జనాభా దినోత్సవం 2024' థీమ్ ఏమిటి?**
1. ఎవ్వరినీ వదిలిపెట్టకుండా ఉండటానికి, ప్రతి ఒక్కరినీ లెక్కించండి
2. మహిళలు మరియు బాలికల ఆరోగ్యం మరియు హక్కులను కాపాడండి
3. లింగ సమానత్వం మరియు పునరుత్పత్తి ఆరోగ్యం
4. కుటుంబ నియంత్రణ అనేది మానవ హక్కు

**55.'ఎక్సర్‌సైజ్ పిచ్ బ్లాక్ 2024'ని ఏ దేశం హోస్ట్ చేస్తుంది?**
1. భారతదేశం 2. ఫ్రాన్స్
3. ఆస్ట్రేలియా 4. న్యూజిలాండ్

**56. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న 'స్క్వాలస్ హిమ' అంటే ఏమిటి?**
1. భారతదేశం యొక్క నైరుతి తీరం నుండి కనుగొనబడిన కొత్త జాతి డాగ్ ఫిష్ షార్క్
2. అరేబియా సముద్రంలో కనుగొనబడిన కొత్త రకం పగడపు దిబ్బలు
3. తూర్పు కనుమలలో కనిపించే అంతరించిపోతున్న కప్ప జాతి
4. ఈశాన్య ప్రాంతంలో కొత్తగా కనుగొనబడిన సాలీడు జాతి

**57. అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024లో 'బెస్ట్ స్టేట్ ఇన్ హార్టికల్చర్ అవార్డు 2024'ని ఏ రాష్ట్రం గెలుచుకుంది?**
1. అస్సాం 2. అరుణాచల్ ప్రదేశ్
3. నాగాలాండ్ 4. సిక్కిం

**58.ఇటీవల వార్తలలో ప్రస్తావించబడిన 'బాక్టీరియోఫేజ్' అంటే ఏమిటి?**
1. ఇది బ్యాక్టీరియాను సంక్రమించే ఒక రకమైన వైరస్
2. ఇది పశువులకు సోకే ఒక రకమైన ఫంగస్
3. ఇది వైరస్‌ను సోకే ఒక రకమైన బ్యాక్టీరియా
4. ఇది ఒక పరాన్నజీవి వ్యాధి




**59.ఇటీవల వార్తల్లో కనిపించే డెంగ్యూ (ఎముక విరిగిపోయే జ్వరం), ఏ రకమైన దోమల ద్వారా వ్యాపిస్తుంది?**
1. అనాఫిలిస్ దోమలు
2. ఈడిస్ దోమలు 3. క్యూలెక్స్ దోమలు
4. కులిసేటా దోమలు

**60.టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ పథకం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖ యొక్క కార్యక్రమం?**
1. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
3. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

**61. ఇటీవల, ఇటలీలో జరిగిన షాట్‌గన్ జూనియర్ ప్రపంచ కప్‌లో కాంస్య పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?**
1. మను భాకర్ 2. అంజలి భగవత్
3. సబీరా హారిస్ 4. నందితా దాస్

**62.పాఠశాలల దగ్గర కెఫిన్ అధికంగా ఉండే ఎనర్జీ డ్రింక్స్ అమ్మకాలను నిషేధించాలని ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?**
1. మహారాష్ట్ర 2. ఉత్తర ప్రదేశ్
3. రాజస్థాన్ 4. బీహార్

**63.థానే-బోరివలి టన్నెల్ ప్రాజెక్ట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రానికి సంబంధించినది?**
1. ఉత్తర ప్రదేశ్ 2. కేరళ
3. మహారాష్ట్ర 4. గుజరాత్

**64.ఇటీవల, దేశం యొక్క తక్కువ-కార్బన్ శక్తి రంగాన్ని అభివృద్ధి చేయడానికి భారతదేశానికి $1.5 బిలియన్ల రుణాన్ని ఏ సంస్థ ఆమోదించింది?**
1. ప్రపంచ బ్యాంకు 2. IMF
3. ADB 4. NATO

**65.ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన జిమ్మీ ఆండర్సన్ ఏ దేశానికి చెందినవాడు?**
1. ఆస్ట్రేలియా 2. దక్షిణాఫ్రికా
3. ఇంగ్లాండ్ 4. ఐర్లాండ్

**66. ఇటీవల, కొలంబియాను ఓడించడం ద్వారా ఏ దేశం వరుసగా రెండో కోపా అమెరికా ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకుంది?**
1. అర్జెంటీనా 2. పెరూ
3. వెనిజులా 4. చిలీ

**67.2024 వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1. రోజర్ ఫెదరర్
2. నోవాక్ జకోవిచ్
3. కార్లోస్ అల్కరాజ్
4. మాక్స్ పర్సెల్

**68.ఇటీవల, ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలీ ఏ దేశానికి ప్రధానమంత్రి అయ్యారు?**
1. నేపాల్ 2. భూటాన్
3. మయన్మార్ 4. బంగ్లాదేశ్

**69.భారతదేశం నవంబర్ 20-24, 2024 వరకు ఏ రాష్ట్రంలో మొదటి ప్రపంచ ఆడియో విజువల్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది?**
1. కేరళ 2. మహారాష్ట్ర
3. గుజరాత్ 4. గోవా

**70.ఇటీవల వార్తలలో చూసిన ప్రాజెక్ట్ 2025 ఏ దేశానికి సంబంధించినది?**
1. ఆస్ట్రేలియా 2. జపాన్
3. USA 4. న్యూజిలాండ్

**71. ఇటీవల, భారతదేశం నాలుగు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను అమలు చేయడానికి ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?**
1. మార్షల్ దీవులు
2. సోలమన్ దీవులు
3. పాపువా న్యూ గినియా
4. న్యూజిలాండ్

**72..2024 వరల్డ్ హెరిటేజ్ యంగ్ ప్రొఫెషనల్స్ ఫోరమ్‌ను ఏ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది?**
1. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
3. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

**73. ఏ యూరోపియన్ దేశాలు ఇటీవల 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధి కలిగిన దీర్ఘ-శ్రేణి క్రూయిజ్ క్షిపణులను అభివృద్ధి చేయడానికి చొరవను ప్రారంభించాయి?**
1. రొమేనియా, రష్యా, నార్వే మరియు స్వీడన్
2. పోలాండ్, జర్మనీ, ఫ్రాన్స్ మరియు ఇటలీ
3. డెన్మార్క్, బెల్జియం మరియు స్పెయిన్
4. హంగేరి, పోలాండ్ మరియు ఎస్టోనియా

**74.ఇటీవల, ఏ పరిశోధనా సంస్థ 'వన్-సైంటిస్ట్-వన్ ప్రొడక్ట్' కార్యక్రమాన్ని ప్రారంభించింది?**
1. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ICAR)
2. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (IISER)
3. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోమెడికల్ జెనోమిక్స్ (NIBMG)
4.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 38)1 | 39)3 | 40)4 | 41)1 | 42)3 |
| 43)1 | 44)2 | 45)3 | 46)1 | 47)4 |
| 48)2 | 49)1 | 50)4 | 51)1 | 52)3 |
| 53)1 | 54)1 | 55)3 | 56)1 | 57)3 |
| 58)1 | 59)2 | 60)4 | 61)3 | 62)1 |
| 63)3 | 64)1 | 65)3 | 66)1 | 67)3 |
| 68)1 | 69)4 | 70)3 | 71)1 | 72)3 |
| 73)2 | 74)1 | | | |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number

(continued from last week..)


10. Find the missing number :

| | | |
|---|---|---|
| 23 | 63 | 34 |
| 31 | ? | 28 |
| 27 | 63 | 18 |

a. 67 b. 76
c. 63 d. 71

Ans.:
Row (1) : 23x2=46
34/2=17. adding both 46 and 17, 46+17=63.
Row (3) : 27x2=54; 18/2=9. Adding both
54+9=63.
in the same pattern,
Row (2) :
31x2=62; 28/2=14.
adding both : 62+14=76.

11. Find the missing number :




a. 7 b. 2
c. 4 d. 5


Ans. :
Top left triangle is 7+4+4=15.
Bottom left triangle is 7+6+2=15.
Top right triangle is 6+5+4=15.
Bottom right triangle is 6+?+2=15;
?=15-8=7.
Now missing number is 7.

12. Fill the missing number ?

| | | |
|---|---|---|
| 17 | 24 | 16 |
| 8 | ? | 11 |
| 81 | 100 | 25 |

Ans. :
column (1) : 17-8=9.
$9^2$=9x9=81.
Column (3) : 16-11=5
$5^2$=25
Column (2) : 24-?=100
24-?=$10^2$
24-10=?
?=14.
Now, missing number is 14.

13. Finding the missing number :




a. 92 b. 68
c. 76 d. 72

Ans. :
$5^2$=25-5=20
$7^2$=49-7=42
$9^2$-9=81-9=72
Now, missing number is 72.

14. Find out the missing number :

| | | |
|---|---|---|
| 8 | 3 | 21 |
| 6 | 5 | 25 |
| 12 | 2 | ? |

a. 22 b. 24
c. 19 d. 20

Ans. :
Row (1) : 8x3-3=24-3=21.
Row (2) : 6x5-5=30-5=25.
12x2-2=24-2=22.
Now, missing number is 22.

15. Find out the missing number ?

| | | |
|---|---|---|
| 28 | 63 | 94 |
| 8 | 18 | ? |
| 6 | 9 | 13 |

a. 69 b. 76
c. 75 d. 48.

Ans. :
Column (1) :
28+8=36. Square root of 36=6.
Column (2) : 63+18=81. Square root of 81=9.
Column (3) : Square root of 94+?=13.
94+?=$13^2$;
94+?=169
?=169-94=75.
Now, Missing number is 75.

16. Finding the missing number :

| | | |
|---|---|---|
| $7^2$ | $11^2$ | $14^2$ |
| 53 | 127 | ? |
| 4 | 6 | 3 |

a. 200 b. 199
c. 196 d. 169

Ans. :
Column (1) : $7^2$+4=49_4=53.
Column (2) : $11^2$+6=121+6=127
Column (3) : $14^2$ + 3=196+3=199.

17. Finding the missing number :

| | | |
|---|---|---|
| $12^2$ | 160 | 16 |
| $15^2$ | 240 | 15 |
| $20^2$ | ? | 20 |

a. 390 b. 395
c. 410 d. 420

Ans. :
Row (1) : $12^2$+16 = 144+16=160
Row (2) : $15^2$+15=225+15=240.
Row (3) : $20^2$+?=20;
?=$20^2$+20
?=400+20=420.
Now missing number is 420.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



**దారి తెలుసుకుందాం....**

**1. రెండు దిక్కుల మధ్య ఉండే దానిని ఏమంటారు?**
1. మూల 2. సరిహద్దులు
3. దిక్కులు 4. ఎల్లలు.

**2. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులను జతపరుచుము.**
1. ఉత్తరాన ఎ. కర్ణాటక
2. తూర్పున బి. ఆంధ్రప్రదేశ్
3. దక్షిణం సి. ఛత్తీస్‌ఘడ్
4. పడమర డి. మహారాష్ట్ర
1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-సి,2-డి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**3. గ్రామానికి చుట్టూ ఆయా దిక్కుల్లో ఏమున్నాయో చెప్పడాన్ని ఏమంటారు?**
1. సరిహద్దులు 2. ఎల్లలు
3. దిక్కులు 4. మూలలు

**4. గ్రామ ఉనికిని గుర్తించడానికి వేటిని ఉపయోగిస్తారు?**
ఎ. దిక్కులు బి. మూలలు
సి. కొలతలు డి. ఎల్లలు
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మరియు డి

**5. క్రింది వానిలో సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. కొన్ని గ్రామాల సముదాయాన్నే మండలం అంటారు.
బి. అనేక మండలాలను కలిపి జిల్లా అంటారు.
సి. కొన్ని జిల్లాలు కలిసి ఒక రాష్ట్రంగా ఏర్పడుతుంది.
డి. మండలంలో వేల సంఖ్యలో జనాభా ఉంటుంది.
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి మరియు డి




**6. భారతదేశం ఎల్లలను జతపరచుము.**
1. తూర్పున ఎ. హిమాలయ పర్వతాలు
2. పశ్చిమాన బి. బంగాళాఖాతం
3. ఉత్తరాన సి. హిందూ మహాసహముద్రం
4. దక్షిణాన డి. అరేబియా సముద్రం
1. 1-బి,2-డి,3-ఎ,4-సి
2. 1-ఎ,2-బి,3-సి,4-డి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-సి,2-డి,3-ఎ,4-బి

**7. క్రింది వానిలో పటాల ఉపయోగాలు గుర్తించండి.**
ఎ. కొత్త ప్రాంతాలకు వెళ్ళడానికి
బి. వాతావరణ వివరాలు తెలుసుకోవటానికి
సి. సరిహద్దులు
డి. ఉనికిని
1. ఎ మరియు సి 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. సి మరియు డి

**8. క్రింది వానిలో ప్రవహించే నదులను ఉత్తరం నుండి దక్షిణంకు వరుసక్రమంలో గుర్తించండి.**
1. గోదావరి, కృష్ణా, తుంగభద్ర, మూసి
2. తుంగభద్ర, మూసి, కృష్ణా, గోదాపరి
3. గోదావరి, మూసి, కృష్ణా, తుంగభద్ర
4. గోదావరి, కృష్ణా, మూసి, తుంగభద్ర

**9. తెలంగాణలో పండే పంటలు ఏవి?**
1. వరి, పొగాకు, కుంకుమపువ్వు, మొక్కజొన్న
2. వరి, జొన్న, మొక్కజొన్న, చెరుకు
3. గోధుమ, పొగాకు, చెరుకు, పొద్దుతిరుగుడు
4. రాగులు, సజ్జలు, పొగాకు, చెరుకు

**10. తెలంగాణలో అడవులు గల జిల్లాలు?**
1. మహబూబ్‌నగర్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్
2. నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్
3. హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్
4. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల

**11. జిల్లా కేంద్రంలో ఏమేమి ఉంటాయో గుర్తించండి?**
ఎ. కలెక్టర్ కార్యాలయం
బి. జిల్లా పరిషత్ కార్యాలయం
సి. జిల్లా ఆసుపత్రి
డి. తహశీల్దార్ కార్యాలయం
1. ఎ మరియు బి
2. బి మరియు సి 3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి మరియు డి

**12. క్రింది వానిలో సరైన దానిని గుర్తించుము**
ఎ. సూర్యుడికి ఎదురుగా ఉన్న వ్యక్తి ముఖం - తూర్పు
బి. సూర్యుడికి ఎదురుగా ఉన్న వ్యక్తి వెనుక - పడమర
సి. సూర్యుడికి ఎదురుగా ఉన్న వ్యక్తి కుడిచేతివైపు - దక్షిణం
డి. సూర్యుడికి ఎదురుగా ఉన్న వ్యక్తి ఎడమచేతివైపు - ఉత్తరం
1. ఎ మరియు బి
2. బి మరియు సి 3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు :**
1)1, 2)2, 3)2, 4)3,
5)4, 6)1, 7)2, 8)3,
9)2, 10)4, 11)3, 12)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 6 - జనవరి 19**

- తమ దేశ రాజధానిని టెహ్రాన్ నుంచి దక్షిణ తీర ప్రాంత నగరం మక్రాన్‌కు మారుస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది.
- అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను (Yoon Suk Yeol) పోలీసులు అరెస్టు చేశారు.
- అమెరికా చరిత్రలో అత్యంత ఘోర విపత్తుగా భావిస్తున్న లాస్ ఏంజెల్స్ కార్చిచ్చు వేలాది ఇళ్లను ధ్వంసం చేసి, 24 మంది మృతికి కారణమైంది. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణసంచా వల్ల కార్చిచ్చు సంభవించినట్లు భావిస్తున్నారు.
- ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధునదిలో బంగారు నిక్షేపాలు దాగి ఉన్నట్టు తెలిసింది. వాటి విలువ పాకిస్థాన్ కరెన్సీలో రూ.60 వేల కోట్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.18,500 కోట్లు) ఉంటుంది.
- తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.
- తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్దలయింది.
- పోర్న్ స్టార్‌కు అక్రమంగా నగదు చెల్లించాడనే ఆరోపణల్లో అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దోషిగా తేలినా శిక్ష మాత్రం పడలేదు.
- ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు.
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పాస్‌పోర్టును రద్దు చేసినట్టు బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది.
- ధ్వని వేగం కన్నా 12 రెట్ల అధిక వేగంతో ప్రయాణించే మిస్సైల్‌ను నార్త్‌కొరియా పరీక్షించింది
- కెనడా ప్రధానమంత్రి పదవికి, అధికార లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా అధినేత పదవికి జస్టిన్ ట్రూడో రాజీనామా చేశారు.
- కొలంబియాలో జరుగుతున్న ఘర్షణల్లో 80 మంది మరణించగా, 20 మంది గాయపడ్డారు.
- ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ టిక్‌టాక్ అమెరికాలో తన కార్యకలాపాలను నిలిపివేసింది.
- హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- గాజాలో కాల్పుల విరమణకు అంగీకారం కుదరటంతో పాలస్తీనాలోని 15 నెలల భీకర పోరాటానికి తెర పడింది. బాంబు దాడులతో శిథిలమైన వీధుల్లో శాంతి పవనాలు వీయనున్నాయి.
- టెహ్రాన్ సుప్రీంకోర్టుపై దాడి జరిగింది. ముగ్గురు జడ్జీలపై సాయుధ దుండగులు చేసిన దాడిలో ఇద్దరు జడ్జీలు మృతిచెందారు.
- భూ కుంభకోణం కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష, ఆయన సతీమణికి ఏడేళ్ల కారాగార శిక్ష పడింది.
- వరుసగా మూడో సంవత్సరం చైనా జనాభా తగ్గింది.
- సౌదీ అరేబియాతో హజ్ ఒప్పందంపై భారత్ సంతకం చేసింది.
- టైప్-2 మధుమేహంతో బాధ పడేవారు క్యారట్లను తినడం వల్ల మేలు జరుగుతుందని డెన్మార్క్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్ ప్రయోగించిన స్టార్‌షిప్ రాకెట్ టెక్సాస్‌లోని బోకా చికా నుంచి ప్రయోగించిన కొద్ది సేపటికే కూలిపోయింది.



## రాష్ట్రీయం

**జనవరి 6 - జనవరి 19**

- విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం రూ. 11,440 కోట్లతో ప్యాకేజీని ప్రకటించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదని దీనికి ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.
- శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించనున్నారు.
- ట్రక్కుతో 2023 మే 22న వైట్ హౌస్‌పై దాడికు యత్నించిన తెలంగాణ యువకుడు సాయి వర్షిత్ కందుల(20)కు ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించారు.
- సౌందర్యశ్రీగా తెలుగు కవితాలోకానికి సుపరిచితులైన ప్రముఖ కవి పుచ్చా లక్ష్మీనరసింహ శాస్త్రి (73) మరణించారు.
- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పండించిన 1010, 1064 రకం బియ్యాన్ని లక్ష టన్నులు ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేయడానికి రాష్ట్ర సర్కారు ఒప్పందం చేసుకుంది.



## జాతీయం

**జనవరి 6 - జనవరి 19**

- ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ , ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్' గా పేరు పెట్టారు.
- భారత వాయుసేన లో అధునాతన యుద్ధనౌకలు ఐఎన్‌ఎస్ సూరత్ , ఐఎన్‌ఎస్ నీలగిరి , ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్ లను ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు.
- 1875 జనవరి 15న చిన్న సంస్థగా ప్రారంభమైన ఐఎండీ రైతులకు, ప్రజలకు ఎంతో సేవ చేస్తు ఈ నెల 15న 149 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకొని 150వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నది. ఐఎండీ ఆధ్వర్యంలో మిషన్ మౌసమ్ ద్వారా వాతావరణ పరిస్థితులను మరింత కచ్చితత్వంతో అంచనా వేస్తున్నది.
- ప్రధాని నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు.
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళా యూపీలోని ప్రయాగ్ రాజ్ లో గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశంలో ఘనంగా ప్రారంభమైంది.
- భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నారు.
- చరిత్రలో అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైన ఏడాదిగా 2024 రికార్డులకు ఎక్కినట్టు ఐరోపా వాతావరణ సంస్థ కోపర్నికస్ ట్లైమేట్ చేంజ్ సర్వీస్ తెలిపింది.
- ప్రపంచ పాస్‌పోర్టు సూచికలో భారత్ 85వ స్థానంలో నిలిచింది. సింగపూర్ వరుసగా రెండోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.
- ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి చట్టాన్ని అమలు చేయనున్నట్లు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) తదుపరి చైర్మన్‌గా డాక్టర్ వీ నారాయణన్ నియమితులయ్యారు.
- కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ. 1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది.



- భారత వాయుసేన లోకి మరో మూడు యుద్ధనౌకలు చేరాయి. ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు.

**యుద్ధనౌకల విశేషాలు..**



**ఐఎన్‌ఎస్ సూరత్..** ఇది పీ15 B గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేసిన నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డిస్ట్రాయర్ వార్‌షిప్‌లలో ఒకటి. దీనిని 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్ ప్యాకేజీలు, అధునాతన నెట్‌వర్క్-సెంట్రిక్ సామర్థ్యాలు ఉన్నాయి.

**ఐఎన్‌ఎస్ నీలగిరి..** పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్ట్ మొదటి నౌక. దీనిని శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో ఇండియన్ నేవీకి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. సముద్రంలో ఎక్కువసేపు ఉండటం దీని సామర్థ్యం.

**ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్..** పీ75 స్కార్పెన్ ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. జలాంతర్గామి నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ భాగస్వామ్యమైంది. సముద్ర భద్రతలో ఈ యుద్ధనౌక కీలకం కానున్నది.



- అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన జరిగి ఏడాది పూర్తి అయ్యింది.
- మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక, అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చిందన్నారు.
- ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ట్రెయినీ డాక్టర్ పై లైంగిక దాడి, హత్య ఘటనలో అరెస్టయిన సంజయ్ రాయ్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది.
- అమెరికా నూతన కాన్సులేట్‌ను బెంగళూరులో ప్రారంభించింది.
- మారుతీ సుజుకీ తొలి బ్యాటరీ కారు ( ఎలక్ట్రిక్ కారు) ఈ-విటారాను ఆవిష్కరించింది.
- ప్రయాగ్‌రాజ్ మహా కుంభ మేళాలో 129 ఏళ్ల స్వామి శివానంద బాబా పాల్గొన్నారు. ఆయన గత వందేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్, నాసిక్, ఉజ్జయిని, హరిద్వార్‌లలో జరిగిన కుంభ మేళాలలో పాల్గొన్నారు.
- ప్రమాదంలో ఉన్న వారసత్వ స్థలాల జాబితాలో చందమామను వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్ (డబ్ల్యూఎంఎఫ్) చేర్చింది.
- ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది.
- సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ నియమితులయ్యారు.
- బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేశాడనే ఆరోపణలపై మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్(30) అలియాస్ బిజయ్ దాస్ అనే బంగ్లాదేశ్ పౌరుడిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు.
- సివిల్ సర్వీసు ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి సమాధానాల కీ, కటాఫ్ మార్కులు, సాధించిన మార్కులను నియామక ప్రక్రియ పూర్తవకముందే వెల్లడించేలా యూపీఎస్సీకి ఆదేశాలివ్వాలంటూ ఆ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయపరమైన సలహా ఇచ్చేందుకు అమికస్ క్యూరీని నియమించింది. జస్టిస్ పీఎం నర్సింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం, సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తాను అమికస్ క్యూరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.
- ఫోన్‌కు వచ్చే ఫేక్ కాల్స్, సైబర్ మోసాల నుంచి రక్షించుకోవడానికి 'సంచార్‌సాథీ' యాప్ రూపొందించారు.
- ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. దీంతో స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది.
- 2024డిసెంబర్ 30న శ్రీహరికోట లాంచ్ ప్యాడ్ నుంచి రెండు ఉపగ్రహాలు SDX-01(ఛేజర్) SDX-02 (టార్గెట్)లను ఇస్రో నింగిలోకి పంపించింది. ఒకే రాకెట్‌పై ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు అంతరిక్షంలోకి వెళ్లగానే విడిపోయాయి. జనవరి 16న అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించటంతో డాకింగ్ ప్రక్రియ విజయవంతమైంది. యూఎస్, రష్యా, చైనా దేశాల తర్వాత అంతరిక్షంలో డాకింగ్ ప్రయోగం విజయవంతంగా అమలు చేసిన నాలుగో దేశంగా నిలిచి చరిత్ర సృష్టించింది.

